క్లుప్తంగా

దరఖాస్తులకు ఆహ్వానం

రేగోడ్(మెదక్): మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ – జూనియర్ కళాశాలలో అవర్లీ బేస్ట్ ప్రాతిపదికన పనిచేసేందుకు ఆసక్తిగల ఉపాధ్యాయుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రవీణ మంగళవారం తెలిపారు. పీజీటీ పోస్టుకోసం పీజీ, బీఈడీ, టీజీటీ పోస్టుకోసం డిగ్రీ, బీఈడీ అర్హతలున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. 18 వరకు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు.

కంటి వైద్య పరీక్షలు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

వెల్దుర్తి(తూప్రాన్): రాష్ట్రీయ బాల్ స్వస్థ్ కార్యక్రమంలో భాగంగా వెల్దుర్తి ఉన్నత పాఠశాలలో మంగళవారం కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని సుమారు 400 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, 19 మంది విద్యార్థులకు దృష్టిలోపం ఉన్నట్లు గుర్తించారు. కంటి సంబంధ సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేయనున్నారు. కార్యక్రమంలో వైద్యులు డా.సంగీత, డా. వెంకటేశ్, డా. వీర్‌కుమార్, ఏఎన్‌ఎం మమత, ఫార్మాసిస్ట్ రమేశ్, పీహెచ్‌సీ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనంత పద్మనాభస్వామి కోటి దీపార్చన



అనంతపద్మనాభస్వామి గుట్టపై వ్రతంలో పాల్గొన్న భక్తులు

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని అనంతపద్మనాభస్వామి గుట్టపై భక్తులు అనంత కోటి దీపార్చన నిర్వహించారు. మంగళవారం అనంతపద్మనాభస్వామి గుట్టపై భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అనంతపద్మనాభస్వామి వ్రతం ఆచరించారు. కార్యక్రమంలో నిర్వాహకులు జ్ఞానేశ్వర్ మహారాజ్, వేదపండితులు సంతోష్‌శర్మ ఆధ్వర్యంలో వ్రతం ఆయా మండలాల భక్తులు ఆచరించారు.

సన్మానం

నర్సాపూర్: రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డిని పలువురు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికి సన్మానించారు. మంగళవారం ప్రభుత్వం అమలు చేసిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఆయన నర్సాపూర్ మీదుగా మెదక్ వెళ్తూ కొంతసేపు బీవీ రాజు ఇంజనీరింగు కాలేజీలో ఆగారు. కోందడరెడ్డిని డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులుగౌడ్, కాంగ్రెస్ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డిలతో పాటు పార్టీ నాయకులు శాలువాలతో సన్మానించారు.

పండ్ల పంపిణీ

నర్సాపూర్: ప్రధాన మంత్రి నరేంద్రమోదీ పుట్టిన రోజును పురస్కరించుకొని బీజేపీ నాయకులు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షుడు బుచ్చేష‌యాదవ్‌లతో పాటు పార్టీ నాయకులు రోగులకు పండ్లు అందజేశారు.

టీఏ, డీఏ చెల్లించాలి

శివ్వంపేట(నర్సాపూర్): మెదక్ పార్లమెంట్ ఎన్నికల్లో విధులు నిర్వహించిన ఉద్యోగులకు రావాల్సిన టీఏ, డీఏ లను చెల్లించాలని కరుణాకర్, శంకర్‌నాయక్, బాబు, యాదయ్య, వేణు డిమాండ్ చేశారు.

ప్రభుత్వ స్థలాలను రక్షించాలి

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని ఆయా చెరువులు, కుంటల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టకుండా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రాయిని మధు, నారాగౌడ్ అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. చెరువులు, కుంటల్లో అక్రమంగా నిర్మించుకున్న నిర్మాణాలను తొలగించాలన్నారు. కార్యక్రమంలో పెరుమాండ్లగౌడ్, సాయిరెడ్డి, రోమాల సాయిలు, పున్నయ్య, వసీం, కుమార్, వెంకటేశం తదితరులున్నారు.

పోతులబోగూడలో సర్వే

శివ్వంపేట(నర్సాపూర్): ట్రిపుల్‌ఆర్‌లో భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించి సర్వేనంబర్లు, పోజిషన్‌లో తేడా ఉండడంతో మంగళవారం మండల పరిధిలోని పోతులబోగూడలో ఎంజాయ్‌మెంట్ సర్వే చేశారు. గ్రామ పరిధిలో సర్వేనంబర్లు 246, 253, 254, 256, 201, 195, 196, 198లో 60 మంది రైతులకు సంబంధించి 44 ఎకరాల భూమి ట్రిపుల్ రోడ్డులో కోల్పోతున్నారు. భూములు ఓ చోట రికార్డులు మరో చోట ఉండడంతో అర్హులైన రైతులకు గుర్తించేందుకు నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు రెవెన్యూ సిబ్బంది ఎంజాయ్‌మెంట్ సర్వే చేశారు.

అమరుల త్యాగ ఫలితమే రాష్ట్రం

జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. ఎందరో అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు.



మెదక్ కలెక్టరేట్: మెదక్ ఆర్డీఓ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన ఆర్డీఓ రమాదేవి



రామాయంపేటలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



నిజాంపేటలో..



అల్లాదుర్గంలో ..



నర్సాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..



కొడిపల్లిలో..



టేక్మాల్ ఎంపీడీఓ కార్యాలయంలో..



శివ్వంపేట(నర్సాపూర్): చండిలో..



తూప్రాన్‌లో..



నర్సాపూర్‌లో..

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎస్పీ

మెదక్ మున్సిపాలిటీ: ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా మంగళవారం మెదక్ జిల్లా కేంద్రంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జెండావిష్కరణ చేస్తున్న ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

తెలంగాణ తల్లికి క్షీరాభిషేకం



మనోహరాబాద్(తూప్రాన్): కూచారంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్‌ఎస్ నాయకులు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండలం శేరిపల్లి గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి బీఆర్‌ఎస్ మండల నాయకులు క్షీరాభిషేకం చేశారు. మంగళవారం నార్సింగి మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ సబితా, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మైలారం బాబు ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు.

పోరాడి సాధించుకున్న తెలంగాణ

మనోహరాబాద్(తూప్రాన్): తెలంగాణను పోరాడి సాధించుకున్నామని, కేసీఆర్ చేపట్టిన దీక్షలతోనే సాధ్యమైనదని బీఆర్‌ఎస్ గ్రామాధ్యక్షుడు నరేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తెలంగాణ తల్లి విగ్రహానికి గ్రామ బీఆర్‌ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోంగ్యానాయక్, వీరేష్‌గౌడ్, కృష్ణ, శ్రీకాంత్, మోహన్, సామెల్, నర్సింగరావు ఉన్నారు.

వైభవంగా వినాయక నిమజ్జనోత్సవం



నర్సాపూర్ గణపతి శోభాయాత్రలో మహిళలు



మెదక్ మున్సిపాలిటీ: పూజల్లో హరీశ్‌రావు

నర్సాపూర్: పట్టణంలో వినాయక నిమజ్జనోత్సవాలు కొనసాగుతున్నాయి. పలువురు మండపాల నిర్వాహకులు మంగళవారం వినాయకులకు ప్రత్యేక పూజలు చేసి విగ్రహాలను రాయరావు చెరువులో నిమజ్జనం చేశారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలో వినాయక నవరాత్రులు ఘనంగా ముగిశాయి. మంగళవారం మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడికి మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

కృషి విజ్ఞాన కేంద్రం స్వచ్ఛత హీ సేవ



పాపన్నపేట(మెదక్): మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం తునికి కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో స్వభావ స్వచ్ఛత–సంస్కార్ స్వచ్ఛత అనే నినాదంతో స్వచ్ఛత హీ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త ఉదయ్ కుమార్ మాట్లాడారు. అనంతరం గ్రామంలోని 25 మంది రైతులకు ఎస్సీ ఉపప్రణాళిక ద్వారా మంజూరైన జీవన ఎరువులు, వేప నూనె పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి భూమేశ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే స్వచ్ఛత సాధ్యం

చిలప్‌చెడ్(నర్సాపూర్): సమిష్టి కృషితోనే గ్రామాల్లో వందశాతం స్వచ్ఛత సాధ్యమవుతుందని ఎంపీడీఓ ఆనంద్ అన్నారు. ఆయన మండలంలోని ఫైజాబాద్‌లో స్వచ్ఛత హీ సేవా పక్షోత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీఓ శరత్‌కుమార్, ఏపీఓ శ్యామ్, పాఠశాల హెచ్‌ఎం తారాసింగ్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.



కొల్చారం(నర్సాపూర్): మొక్క నాటుతున్న శాస్త్రవేత్త

స్వచ్ఛ మానవహారం

పాపన్నపేట(మెదక్): మండల కేంద్రం పాపన్నపేటలో మంగళవారం విద్యార్థులు స్వచ్ఛ మానవ హారం ఏర్పాటు చేశారు. స్వచ్ఛత, పరిశుభ్రతతో రోగాలు దరి చేరవని మెదక్ డీఎల్పీఓ సురేష్ బాబు అన్నారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు, టీచర్లు, ఎంపీడీఓ విష్ణువర్ధన్, ఎంపీఓ వేణుగోపాల్ పాల్గొన్నారు.

హరీశ్‌రావు పరామర్శ



బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు

పాపన్నపేట(మెదక్): బీఆర్‌ఎస్ మాజీ రైతు సమన్వయ సంఘం జిల్లా అధ్యక్షుడు తాడేపు సోములు కుటుంబాన్ని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి మంగళవారం ఎల్లాపూర్‌లో పరామర్శించారు. వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆయన వెంట మాజీ ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జగపతి, మెదక్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, బీఆర్‌ఎస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

హవేళిఘణాపూర్(మెదక్): మెదక్ పట్టణ మాజీ కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు తల్లి గంగమ్మ మృతి చెందింది. ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి, మల్లికార్జున్‌గౌడ్, ఆకిరెడ్డి కృష్ణారెడ్డి, రాజు, ప్రభుగౌడ్, భీమరి శ్రీనివాస్, రాజ్‌పల్లి శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

నెలాఖరు నాటికి భూసేకరణ పూర్తి

నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి

నర్సాపూర్: ట్రిపుల్‌ఆర్ కోసం భూమి సేకరణ ఈనెలాఖరు నాటికి పూర్తవుతుందని ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సాపూర్ రెవెన్యూ డివిజన్ పరిధిలో నర్సాపూర్ మండలంలోని ఖాజీపేట, చిన్నచింతకుంట, రెడ్డిపల్లి, తుజాల్‌పూర్, మూసాపేట, నాగులపల్లి, పెద్దచింతకుంట, మహ్మదాబాద్, తిరుమలాపూర్ గ్రామాలతో పాటు శివ్వంపేట మండలంలోని లింగోజిగూడ, ఉసిరికపల్లి, కొత్తపేట, పోతులబుగూడ, కొంతాన్‌పల్లి, రత్నాపూర్, పాంబండ, గుండ్లపల్లి గ్రామాల నుంచి 752 ఎకరాల భూమి సేకరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇప్పటికే భూములు కోల్పోతున్న రైతులతో సమావేశాలు పెట్టి వారికి అవగాహన కల్పించామని తెలిపారు. కాగా శివ్వంపేట మండలంలోని ఉసిరికపల్లి, పోతులబుగూడ గ్రామాలలో చిన్న సమస్య ఉందన్నారు. ప్రభుత్వం సేకరిస్తున్న భూములకు మూడు రెట్లు అధికంగా పరిహారం ఇచ్చే అవకాశం ఉందన్నారు. రైతులు తమ అభిప్రాయాలు తెలుపుతూ తమకు పరిహారం పెంచాలని కోరారని చెప్పారు. రైతుల అభ్యర్థనను కలెక్టర్ ప్రభుత్వానికి పంపారని చెప్పారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

నర్సాపూర్: సీఎం రిలీఫ్ ఫండ్ పథకంతో పేదలకు ఎంతో మేలు జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు. మంగళవారం ఆయన తన క్యాంపు కార్యాలయంలో ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన శ్రీనివాస్‌కు సీఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ పథకంతో పేదలకు ఆర్థిక సహాయం అందుతుందని చెప్పారు. ఆయన వెంట పార్టీ నాయకులు ఉన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండలంలోని బూర్గుపల్లి గ్రామానికి చెందిన నాగమణికి మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కును టీపీసీసీ సభ్యుడు శ్రీనివాస్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో బీసీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జనార్ధన్, సత్యనారాయణరావు, సాయిలు, సత్యం, పేట పట్టణ అధ్యక్షుడు గంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ పట్టణాధ్యక్షుడు భానుగౌడ్, జహంగీర్, విఠల్‌రెడ్డి, మానిక్యం, సర్దార్ తదితరులున్నారు.



చెక్కును అందచేస్తున్న ఆవుల రాజిరెడ్డి

సంక్షిప్త వార్తలు

◆ నిత్యావసర సరుకులు పంపిణీ

హవేళిఘణాపూర్(మెదక్): భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన బాధితులకు యంగ్ స్టార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, టార్పాలిన్లు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షురాలు వనజ మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

◆ కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు

చిన్నశంకరంపేట(మెదక్): నార్సింగి మండల కేంద్రంలోని గౌడ సంఘానికి బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.3 లక్షల చొప్పున నిధులు మంజూరు ప్రొసిడింగ్స్‌ను మాజీ జెడ్పీటీసీ కృష్ణారెడ్డి అందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మల్లేశంగౌడ్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు బాబు, పట్టణ కార్యదర్శి భూపతిరాజు, శ్రీపతిరావు ఉన్నారు.

◆ వీడియో గ్రాఫర్స్ సంఘం అధ్యక్షుడిగా నరేష్‌గౌడ్

కౌడిపల్లి(నర్సాపూర్): మండల ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంఘం నూతన అధ్యక్షుడిగా కౌడిపల్లికి చెందిన నరేష్‌గౌడ్‌ను ఎంపిక అయ్యాడని జిల్లా అధ్యక్షుడు నర్సింలు తెలిపారు. మంగళవారం మండలంలోని వెంకట్రావ్‌పేటగేట్ వద్ద జిల్లా అధ్యక్షుడి ఆధ్వర్యంలో మండలాధ్యక్షుడి ఎన్నిక జరిగినట్లు చెప్పారు. కార్యక్రమంలో ఫొటో, వీడియో గ్రాఫర్స్ సంఘం సభ్యులు నయీం, నజీర్, శేఖర్, భూపాల్, కుతుబొద్దీన్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

◆ రంగంపేట ఆశ్రమాన్ని దర్శించుకున్న రాజిరెడ్డి

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని రంగంపేట మధనానంద స్వామి ఆశ్రమాన్ని మంగళవారం నర్సాపూర్ కాంగ్రెస్ ఇన్‌చార్జి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి దర్శించుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, మండలాధ్యక్షుడు మల్లేశం గౌడ్, గ్రామాధ్యక్షుడు కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, వెంకట్ గౌడ్, రాజు తదితరులు ఉన్నారు.

◆ రెండు ద్విచక్ర వాహనాల చోరీ

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లి, తునికి గ్రామాల్లో రెండు ద్విచక్ర వాహనాలు చోరీ అయినట్లు ఎస్‌ఐ రంజిత్‌రెడ్డి మంగళవారం తెలిపారు. కౌడిపల్లిలో టీవీఎస్ ఎక్సల్ చోరీ కాగా తునికి నల్లపోచమ్మదేవి ఆలయం వద్ద స్కూటీ చోరీ అయినట్లు చెప్పారు. చోరీ చేసిన వ్యక్తిని సీసీ టీవిలో క్లిప్పింగ్ ఆధారంగా దొంగను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. నిందితుడిని ఎవరైన గుర్తిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్‌ఐ తెలిపారు.

◆ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ

నర్సాపూర్: ఖమ్మం జిల్లా వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నర్సాపూర్‌లో విరాళాల సేకరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రమేశ్, ఇతర ప్రతినిధులు సాయిలు, స్వామి, శేఖర్, ప్రేంకుమార్, పాపాయ్య తదితరులు పట్టణంలో తిరిగి విరాళాలు సేకరించారు.

◆ ఏబీవీపీ ఆధ్వర్యంలో విమోచన దినోత్సవం

మెదక్ కలెక్టరేట్: అఖిల భారత విద్యార్థి పరిషత్ మెదక్ నగర్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలు అర్పించిన వీరులను స్మరించుకున్నారు. అనంతరం ఏబీవీపీ నగర కార్యదర్శి మాట్లాడారు. కార్యక్రమంలో పరిషత్ కార్యకర్తలు నితిన్, శశాంక్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహం వద్ద బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రాజు, నందారెడ్డి, దశరథం, శంకర్, పట్టణ బీజేపీ నాయకులు ఆకుల రాజు, శ్రీను పాల్గొన్నారు.

నార్సింగిలో ....

నార్సింగి మండల కేంద్రంలో ప్రధాని నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లను పంపిణీ చేశారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సత్యపాల్‌రెడ్డి, మైలారం లక్ష్మణ్, లింగారెడ్డి, నర్సింలు, నరేష్ పాల్గొన్నారు.

◆ జాతీయ పతాకావిష్కరణ

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకులు వేర్వేరుగా జాతీయ పతాకం ఆవిష్కరించారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించారు.

◆ ఉచిత కంటి పరీక్షలు

తూప్రాన్: డ్రైవర్స్ దినోత్సవం సందర్భంగా జీఎమ్మార్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుష్పగిరి కంటి ఆస్పత్రి–ఐచర్ గ్రూప్ అఫ్ ఫౌండేషన్ సహకారంతో డ్రైవర్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా 44వ జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులకు టోల్‌ప్లాజా వద్ద ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఫౌండేషన్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడారు. 89 మందికి పైగా డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు, బీపీ, షుగర్ పరీక్షలు చేసి కంటి అద్దాలు, మందులు అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్స్ ప్రవీణ్‌కుమార్, లక్ష్మణ్ రావు, హెచ్.ఆర్ సతీష్ కుమార్ పట్నాయక్, చరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

◆ ముదిరాజ్ రణభేరీ విజయవంతం చేయాలి

చేగుంట(తూప్రాన్): ముదిరాజ్‌ల హక్కుల సాధన పోరాటంలో భాగంగా రామాయంపేటలో నిర్వహించే ముదిరాజ్ రణభేరీ విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు పుట్టి రాజు కోరారు. ముదిరాజ్ మహాసభ జిల్లా మహిళా అధ్యక్షురాలిగా చేగుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాతను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల ముదిరాజ్‌లను బీసీ–ఏలో చేర్చడం కోసం పోరాటంలో భాగంగా రామాయంపేటలో ముదిరాజ్ రణభేరీ నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు భిక్షపతి, నాగభూషణం, భాస్కర్, రఘుపతి, శ్రీనివాస్, రాజు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహం ధ్వంసం

శివ్వంపేట(నర్సాపూర్): అంబేడ్కర్ విగ్రహం ధ్వంసమైన సంఘటన మండల పరిధిలోని కొంతన్‌పల్లి గ్రామంలో చోటు చేసుకుంది. అంబేడ్కర్ విగ్రహాన్ని సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. గుర్తించిన గ్రామస్తులు, దళిత సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు.